# పగలు కురిసిన వెన్నెల




"రేవతీ!"

"ఇక్కడే ఉన్నాను మీరు ఆలోచనలు మాని నిద్ర పోవటానికి ప్రయత్నించండి [illegible] దకొండున్నర కావస్తోంది. 'విశ్రాంతి చాలా అవసరం' అని డాక్టరు గారు చెబుతున్నారుగా! ఆయన వచ్చేవేళ అయింది. మీరు నిద్రపోకపోతే నామీద కూడా కోప పడతారు."

"నిద్ర పోతాను రేవతీ! అందుకే ప్రయత్నిస్తున్నాను. ఈ నాలుగు సంవత్సరాలనుండీ నిద్ర కాకపోతే నేను బ్రతుకుతున్న జీవితానికి అర్థం ఏమిటి? నాకు ఈ కళ్ళు పోయినప్పటినుండీ ఎల్లప్పుడూ నిద్రిస్తున్నట్లే ఉంది. అయితే, రేపు నాకు ఆపరేషన్ చేశాక కన్నులు వస్తాయా?"

"తప్పకుండా వస్తాయి. డాక్టరు పూర్తి నమ్మకంతో,

వెన్నెల అందాన్ని రాత్రివేళల్లోనే అనుభవించాలి. పట్టపగలు వెన్నెల కురవదు. అది ప్రకృతిసహజం. కాని ఏ శాపవశానో లోకాన్ని చూడ లేని గుడ్డితనం ప్రాప్తిస్తే, పగలే వెన్నెల కురుస్తున్నట్లు భ్రమించ వచ్చు. ఆ భ్రమ తొలగిపోగానే, చీకట్లు ముసురుకుంటాయి.

---

చెబుతున్నారు. మీరు కూడా పూర్తిగా సహోదర్యంతో వ్యవహరించాలి"

"అవును రేవతీ! వస్తాం...! నీ నోటితో పలికావంటే తప్పక వస్తాం! లోకాన్ని చూడలేని స్థితిలో కూడా నాలుగేళ్ళుగా జీవితంతో పోరాటం సాగిస్తూ వచ్చాను. ఆ ధైర్యమే భగవంతుడు నాకు సమకూర్చకపోతే, ఏనాడో ఒక శుభదినాన ఆత్మహత్య చేసుకొని మరో లోకంలో ఉండేవాణ్ని! కనీసం నిన్ను చూడటాని కైనా తప్పక నాకు కళ్ళు వస్తాయి." సుదర్శనం గొంతులోని బాధకు చలించిపోయింది ఆమె!

"ఛా! అవేం మాటలు? విశ్రాంతిగా నిద్రపోండి!"

"ఈ దినం నిద్రరావటంలేదు రేవతీ! మనసు వర్ణించలేని, అవ్యక్తమయిన ఆనందంతో పొంగి ఉరకలు వేస్తోంది. రేపు! రేపటినుండి ఈ లోకాన్ని చూడగలుగుతాను. ఎండలో తడిసిన గడ్డిపూలని కోయిలల్ని, సిగ్గుతో నవనవలా తలవంచుకొనే పూసిన గులాబీపూల సౌకుమార్యాన్ని, పడమటి కొండల వెనక దాగిపోయే కర్మసాక్షి వరుసురంగుల్ని, నీలాకాశంలో ఎగిరే పక్షుల బారులు తీర్చి ఎగిరే వింత సౌందర్యాన్ని ఎంతో ఆత్మీయత్వంతో వీక్షించేవాణ్ని. కాని అటువంటి అదృష్టం ఈ నాలుగేళ్ళనుంచి నాకు కరువయింది. మోడువారిన నా జీవితం, నీలాంటి దేవత కడగంటి చూపులతో తిరిగి రేపటినుంచి చిగురించి, పుష్పించి ఫలిస్తుంది. జీవితానికి సార్థకత ఏర్పడుతుంది. ఆ ఆనందాన్ని ఈ సమయంలో అనుభవించనీ! . . . . దూరంగా ఉన్నావేం రేవతీ! ఇలా వచ్చి నా పక్కన కూర్చో!"

చేతిరుమాలుతో కన్నీటిని అద్దుకొని సుదర్శనం పక్కనే కూర్చుంది. అతడు తన చేతిని అతని వక్షస్థలంపై ఉంచి మెదుపుగా అదుముతూ ఉండటం శరీరం అంతా ఏదో మత్తు ప్రవేశించినట్లు స్పందించింది. సన్నిహితంగా ఉండటం, ఏ పెంటుగా అతనికి రెండుమాసాలలోనే ఎంత గాఢంగా బంధనం ఏర్పడింది! 'తన కర్తవ్య నిర్వహణలో లోపం జరుగుతోందేమో' అన్న అనుమానం వస్తే మాత్రం మనసు బాధతో నిండిపోతుంది. ఈ రెండునెలలుగా తనకు తెలియకుండానే అతనికి మనస్సులో అధీనురాలయి పోయింది. బాంధవ్యాలు చాలా విచిత్రంగా ఉంటాయి!

"రేవతీ! నీ సాన్నిధ్యాన్ని ఇలాగే నాకు ఎప్పుడూ ప్రసాదించు! నువ్వులేకుండా నేను ఇకమీదట ఒక్కక్షణం కూడా జీవించలేను. ఏ మహత్తరశక్తితో తిరిగి రేపటినుండి నన్ను పూర్తి మానవుణ్ణిగా చేయబోతున్నావో, ఆ శక్తితోనే . . . జీవితాంతం పరిపాలించు! నా సర్వస్వాన్ని నీకు అర్పిస్తాను. ఈ రెండు నెలలనుంచీ పూర్తిగా బాధల్ని మరిచి నీ సన్నిహిత్యంలో గడిపి గలిగాను. నాకు కళ్ళు లేక పోయినా మనోనేత్రంతో నీ కనులలోని కాంతినీ, ముఖంలోని అందాన్నీ చూడగలుగుతున్నాను. నా ఆపరేషన్ పూర్తి అయి, నాకు కళ్ళు వచ్చేటప్పటికి ప్రపంచంలో అన్నిటికంటె ముందుగా నిన్నే చూడాలి. నీ ముగ్ధమోహన సౌందర్యాన్ని తనివితీరా ఆస్వాదించాలి. నిరంతరసేవతో ఒక నిర్భాగ్యుడికి దృష్టి ప్రసాదించిన దేవతను ముందుగా దర్శించి కళ్ళు పవిత్రం చేసుకోవాలి" ఆవేశంగా అన్నాడతను!

తన సౌందర్యం ప్రసక్తి వచ్చేటప్పటికి రేవతి మనసు బాధతో మెలికలు తిరిగిపోయింది. ఏదో అగాధంలోకి పడిపోతున్నట్లు అనుభూతి కలుగుతోంది. దీర్ఘంగా నిట్టూర్చి అంది.

"ఊహలు చాలా అందంగా, మధురంగా ఉంటాయి కాని వాస్తవికత ఎప్పుడూ కఠినంగానే ఉంటుంది సుదర్శనం! మనసులో ఊహాలసుందరిని చేసుకొని, దానిని వాస్తవికతలో దర్శించాలనుకోవటం బహుశః అవివేకమే అవుతుందేమో! నేను మీరు ఊహిస్తున్నంత అందమైనదాన్నికాను. అనవసరంగా, అధికంగా ఆలోచిస్తున్నారు. నా మాట విని నిద్ర పోవటానికి ప్రయత్నించండి"

"రేవతీ! నువ్వు తప్పకుండా అందంగానే ఉంటావు నాకు ఆ నమ్మకం ఉంది. నువ్వు సర్వస్వమైనావు! బహుశః భగవంతుడు నాపై కనికరించి పంపిన దూతవై ఉంటావు. నీ అంతర్యాన్ని పూర్తిగా అర్థంచేసుకున్నాను. నీ మాటలలో, చేతలలో మృదువైన నీ మనసు గ్రహించగలిగాను. నిన్ను వివాహం చేసుకుని, నా జీవితానికి ఉత్కృష్టతను ఆపాదించుకుంటాను. హాస్పిటల్ నుండి రిలీవ్ అయిన వెంటనే అరకులోయలోని మన బంగళాకు వెళ్ళిపోదాం. తరవాత విశాఖపట్నం వచ్చి వివాహం చేసుకుందాం. నా సంపద, అంతస్తు బహుశః నీకీసరికి అర్థమయ్యే ఉంటాయి. అంతులేని ఆస్తిని వదిలి నాన్నగారు ఎనిమిదేళ్ల క్రితం పోయారు. అప్పటినుండీ ఏకాకిగానే బ్రతుకుతున్నాను. నిన్ను భాగస్వామిగా చేసుకొని నా భావిజీవితాన్ని పునీతం చేసుకుంటాను. ఇంతకాలం నువ్వు చేసిన సేవకు ఇంక ఏ విధంగా ఋణం తీర్చుకోగలను?"

అతని చేతిలోనుండి సున్నితంగా తన చేతిని తీసుకొని నిశ్శబ్దంగా ముంగురులు సవరించుకుంది. గాలికి జారిపోతున్న పమిట నిండుగా భుజం పైనుండి కప్పుకొంది.

"మాట్లాడవేం రేవతీ?" గోముగా అడిగాడు.

"చెప్పవలసినవి అన్నీ మీరే చెబుతున్నారుగా! ఆనందంతో వినటంకంటె నేను ఏం చెయ్యగలను?" నిండుమనసుతో అంది.


సుదర్శనం ముఖంలోని అవ్యక్తమయిన ఆనందాన్ని గమనించటానికి ఎంతోసేపు పట్టలేదు!

'భగవాన్! ఇంతమంచి మనసున్న మనిషికి ఈ అన్యాయమేమిటి?' అనుకొంది మనసులోనే.

---

## ద్విభాష్యం రాజేశ్వరరావు

ఇప్పుడు తెప్పించుకోండి
తరువాత చెల్లించండి



కొత్త జపాన్ మోడలు
3 బాండ్, ట్రాన్సిస్టర్ రూ 10/ లు
నెలసరి వాయిదాల మీద

J. L. SANSON & CO.,
(WAP-10)
P.B. 1288, DELHI-6.

1968 లో మీ అదృష్టము


ఏదైన ఒక పుష్పం పేరున్ను, మీ పేరు చిరునామాయున్ను వ్రాసిన ఒక పోస్టు కార్డు మాత్రం పంపండి. మీకు వచ్చే 12 నెలలలో వ్యాపారంలో లాభ నష్టాలు, ఉద్యోగంలో ప్రమోషను, బదిలీ, సంతానం, వివాహం, సౌఖ్యం, మొదలైన విషయములు, దుష్ట గ్రహ పీడలకు శాంతి విధానములతో



పూర్తి రు 1 25 పై లకు పంపబడును. పోస్టేజి అదనం. ఒకసారి చూచిన మీకే తెలియగలదు

PT. DEV DUTT SHASTRI
Raj Jyotshi (APW)
PB No 86, JULLUNDUR CITY

ప్రసిద్ధి చెందిన భరత్ వారి పేము కుర్చీలు
ప్రతి ఇంటా, ఆఫీసులో
తప్పక ఉండవలసినవి.



శ్రీ జయభారతం అండ్ కో (రిజిస్టర్డ్)
182, ఆర్ హెచ్ రోడు, మద్రాసు—14.
ఆదివారాలు అమ్మకం ఉ 8 గం నుంచి
మ. 1 గం. రకు
అరధరతో 50% అడ్వాన్సు తప్ప పంపవలెను
ముఖ్యమైన అన్ని టౌనలలో మాకు స్టాకిస్టులు కావలెను. ఉచిత కేటలాగుకు మీ అడ్రసు స్పష్టముగా వ్రాయండి

అప్రయత్నంగా ఆమె కళ్ళు చెమర్చాయి. వేళ్ళ సందుల నుండి రెండు కన్నీటిబొట్లు రాలి సుదర్శనం మోచేతిపై బడ్డాయి.

"ఏడుస్తున్నావా రేవతీ?" బాధగా అడిగాడు.

"లేదు . . . ఆనందాన్ని అణుచుకోలేకపోతున్నాను! అంతే!" చేతిరుమాలుతో కళ్ళు తుడుచుకొంది. మెల్లిగా అతని పక్కలోనుండి లేచి శాలువా కప్పుతూ అంది.

"నిద్రపొండి! నేను అయిదవ బెడ్ వద్దకు వెళ్ళి ఇంజెక్షన్ చేసి రావాలి."

సుదర్శనం దీర్ఘంగా నిట్టూర్పు విడిచి పక్కకు ఒత్తిగిలి పడుకున్నాడు.

రేవతి హాలులోనికి వచ్చి వాష్ బేసిన్‌లో చేతులు కడుక్కొని సిరెంజి తీసుకొని అయిదవ నెంబరు బెడ్ వద్దకు వెళ్ళింది. అతడు నిద్రలో ఉన్నాడు. నిద్రాభంగం చెయ్యటం ఇష్టంలేక సిరెంజి టేబిల్‌మీద ఉంచి ముఖం తుడుచుకొని బాల్కనీలోకి వచ్చింది. పిట్టగోడపై వెన్నెలలో తళతళ లాడుతున్నాయి కెరటాలు! ఒడ్డునే కూర్చొని దూరాన ఉన్న సముద్రంవైపు చూచింది. ఉన్న సర్వే చెట్లు విస్తృతంగా తలలు ఊపుతూ లోకానికి ఏవో సంకేతాలు అందజేస్తున్నాయి. పిండుచంద్రుడు తారలతో ఆడుకుంటున్నాడు. చలిగాలి ఒంటికి తాకి గిలిగింతలు పెడుతూంది.

రేవతి మనస్సు ఆలోచనలతో నిండిపోయింది. ఆపాటు సుదర్శనం స్థితి చూస్తూఉంటే గుండె పగిలి పోతున్నట్టుంది. ఎనలేని కరుణ అతనిపై ముంచుకు వస్తూంది. అతన్ని తన ఒడిలో పరుండబెట్టుకొని, లాలించి, బుజ్జగించాలనిపిస్తూంది. అతనిని చూసిన దినం నుండి నిర్వచించలేని మమత ఏదో అంకురించింది. 'ఎక్కడినుంచో ఆపరేషన్ కోసం వచ్చిన అతనికీ, తనకూ ఏమిటీ ఈ అనుబంధం?' అనుకుంది. చాలు నెళ్ళనుండీ ఎన్నో ఆస్పత్రులు తిరిగాడట! కాని అతని కళ్ళు నయం కాలేదు. లాభంలేదని డాక్టర్లు పెదవి విరిచారు. చివరి ప్రయత్నంగా అతడు రెండు నెలల క్రితం ఈ ప్రయివేటు డిస్పెన్సరీలో చేరటం తటస్థించింది.


డాక్టర్ రమేష్ విదేశాలలో విద్య అభ్యసించి సర్జన్‌గా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొని స్వంత ఆసుపత్రి నిర్మించాడు. సుదర్శనానికి చూపు తిరిగి వస్తుందని ఆశగా ఇక్కడ హాస్పిటల్‌లో చేర్చుకున్నాడు. అతనికి అనుక్షణం ఆసిందాన్ని కలిగిస్తూ, సపర్యలు చేయుటం కోసం తనను నర్సుగా నియమించటం జరిగింది. అప్పటినుండీ సుదర్శనానికి సంబంధించిన అన్ని విషయాలలో తనే స్వయంగా చూస్తూంది. అతనివద్ద తనను నియమించిన మొదటిదినం తనను ప్రయివేటు రూముకి పిల్చి చెప్పాడు డాక్టరు "రేవతీ! నీ పరిచర్యలపై నాకు పూర్తిగా నమ్మకం ఉంది. అతనికి ఆపరేషన్ చేస్తే కళ్ళు తప్పక వస్తాయి. కాని ఇప్పటికే చాలాచోట్ల తిరిగి అతడు మానసికధైర్యాన్ని కోల్పోయాడు. భౌతిక విషయాలకంటె మానసికంగా అతనికి విశ్రాంతి, ధైర్యం చాలా అవసరం. ఇందుకు అన్నివిధాలా నీవే సమర్థురాలవని అతనివద్ద స్పెషల్ నర్సుగా నియమిస్తున్నాను. అతని భవిష్యత్తు నీమీద కూడా ఆధారపడి ఉంటుందని మరిచిపోకు."

కాయశక్తులా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చింది తను! సుదర్శనాన్ని చూచిన మొదటి దినాన్నే అతని పరిస్థితికి అమితమైన జాలి కలిగింది. అప్పటినుండీ అతనిపై ఎంతో అభిమానం చిందిస్తూ అత్యంత సేవ చేస్తూంది.

ఈ దినం వరకూ అంతా బాగానే జరిగింది. కాని రేపటిరోజు తల్చుకుంటేనే మాత్రం శరీరం కంపించి పోతూంది. రేపు అతనికి ఆపరేషన్ అవుతుంది. నేత్రాలతో నిండుగా ప్రపంచాన్ని వీక్షించగలుగుతాడు! కాని, తనను చూడగానే అతని ఆశలన్నీ కూలిపోతాయి!

ఫోల్డింగ్ పాకెట్ పిస్టల్

శత్రువులు అక్కరలేదు. అమెరికన్ మోడల్ దొంగలు క్రూరమృగములనుండి రక్షించుకోండి. ఆటా వ ప్రయోగాలు, యాత్రల ప్రకాశకు ప్రశస్తమైనది. ఆటో మేటిక్ 50 షాట్లు పేల్చుటకు గలదు. తేలికైనది. ఇందు నుండి వెలువడు శబ్దము విస్మయము కలిగించును. ధర ...




జర్మన్ మోడల్ నెం. 99 రు. 15 50 వి. పి. పి. చార్జీలు రు. 2 50. లైసెన్స్ రు. 7/- ఆదనపుపాటు 100కి రు. 5/-

M/s. GEMS ARTS (APW-13)
P. Box 1325 Delhi.

గజ్జి దురద

మీ చర్మములోగల కొట్లకొలది సూక్ష్మరంధ్రము లలో అనేక విధములగు క్రిమి జాతులు దాగి యుండి చర్మమునకు దురద, పగుళ్ళు, కలిగిం చుటయేకాక గజ్జి, చర్మము దాలుట, చర్మము మంట, చీడ, తామర, పొక్కులు, సెగుటిమలు, పొడలు లలో దురద, తదితర లక్షణములను పుట్టించును. సాధారణ చికిత్సల ద్వారా క్రిములు నశించకుండుట చే శాశ్వతమైన ఉపశాంతి మాత్రమే కలుగును. శాస్త్రోక్తముగా తయారైన నిక్సోడెర్మ్ (NIXODERM)తో వెంటనే క్రిములు నశించుట యేకాక మీ చర్మము మృదువుగాను, శుభ్రముగాను ఉండుటకు యీ మందు తోడ్పడగలదు. చర్మ వ్యాధులకు కారకమైన క్రిములను నిశ్శేషముగా సంహరించు నిక్సోడెర్మ్ (NIXODERM)ను నేడే మీ కెమిస్టు వద్ద కొనండి.



సపట్ లోషన్

తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన మరియు పేరుగాంచిన మందు.

SAPAT & CO., BOMBAY 2.

ఏజంటు: ప్రైత ప్రవాసన్ కో ఆపరేషన్, బకింగ్‌హాంపేట, విజయవాడ-2.

లాభదాయకం అధునాతనం అయిన చిన్న తరహా కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగాకాని, సహాయపరిశ్రమగాకాని, లఘు పరిశ్రమ ప్రారంభింప దలచుకున్నవారు 'అధునాతన కుటీర పరిశ్రమలు' అను తెలుగు గ్రంథాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు, ముడిపదార్థాలు దొరుకుచోట్లు, యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం, లఘు పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం వగైరా ఎన్నో విషయాలు దీనిలో ఉన్నాయి. 960 పుటలు, 350 బొమ్మలు, గుడ్డ బైండ్ ప్రతి ధర రూ. 15—50, తపాల ఖర్చు రూ. 2—00, ఇతర ప్రతులు: ఇంగ్లీష్, మరాటీ రూ. 15—50, హిందీ, తమిళం రూ. 16—00.


COTTAGE INDUSTRY (ASM-69) P B 1362, Behind Recruiting Office
Near Red Fort, Subhas Marg, Delhi-6 Telephone: 262836

తన ముఖం చూడగానే భయంతో కెవ్వున కేక వేస్తాడు. తనసొక అందంతాయిందరిగా ఊహాలలో నింపుకున్న సుదర్శనం తన కురూపిరూపం చూడగానే చతికిలపోతాడు. తన ఊహలు భగ్నమయినందులకు పసిపిల్లాడిలా విలపిస్తాడు. ఆ దుఃఖాన్ని తను చూడలేదు. "భగవాన్! ఎంత క్లిష్టసమస్య కల్పించావు? ఈ ముఖాన్ని నేను రేపు సుదర్శనానికి ఎలా చూపించగలను?"

రెండు చేతులతో ముఖాన్ని కప్పుకొని వలవలా ఏడ్చింది. చిన్నతనంలో స్టౌ అంటిస్తూ ఉంటే ప్రేలుతున్న కిరోసిన్‌డబ్బా అంటుకొని తన ముఖం అంతా కాలిపోయింది. వీధిలో ఆడుకొనే పిల్లలు తన ముఖంచూచి జడుసుకొని ఇళ్ళల్లోకి పారిపోతూఉంటే తను కుమిలి కుమిలి ఏడ్చేది. తన వివాహం గురించి అమ్మా, నాన్న బెంగపెట్టుకొని కృశిస్తూఉంటే, వాళ్ళ బాధ చూడలేక ఇంటినుండి పారిపోయివచ్చి నర్స్ ట్రయినింగులో జాయినయి పోయింది. కాలం గిర్రున తిరిగిపోయినా, తన ముఖంపై కాలిన మచ్చలుమాత్రం తన దురదృష్టాన్ని సూచిస్తూ మిగిలిపోయాయి.

సుదర్శనం తనను ఎంతో కోమలంగా ఊహించు కుంటున్నాడు. రేపు తన నిజరూపాన్ని చూసి కుప్పకూలగలడా? "నా మనసులో ప్రేమజ్యోతిని వెలిగించిన దేవతవు నువ్వేనా?" అని అడిగితే తనేం సమాధానం చెప్పగలదు? "తీయనికంఠంతో అమృతవచనాలు పలికి నాలోని వేదన చల్లార్చిన అమృతమూర్తివి నువ్వేనా?" అని బాధతో అడిగితే జవాబు ఏమని చెప్పాలి?

రెండుచేతుల్తో తలదాచుకొని ఉబికివస్తున్న దుఃఖాన్ని అరికట్టుకోలేక కళ్ళు వాచిపోయేలాగ ఏడ్చింది రేవతి. రేపు జరగబోయే సంఘటనను మనసులో చిత్రించుకుంటే భయంతో ఒళ్ళంతా కంపించి పోసాగింది.




చిత్రం — కె. ఎస్. గిరి (మద్రాసు-17)

'ఆపరేషన్ పూర్తి అయ్యాక మనిషి చాలా నీరసంగా ఉంటాడు. కళ్ళు విప్పగానే తనను చూడాలని పట్టు బడతాడు. తన రూపం చూడగానే, అతని ఊహలన్నీ కూలిపోవటంవలన మెంటల్‌షాక్‌కూడా రావచ్చు. తను ఇన్నాళ్ళు చేసిన అన్ని సపర్యలు వ్యర్థమవుతాయి. తన కష్టమంతా ఎందుకూ కొరగాకుండా పోతుంది. సుదర్శనం క్షేమమే తను ఎల్లప్పుడూ కోరుకుంటూంది. అతడు కోటుకుని ఏనశ్శాంతితో జీవించాలంటే తను ఇక అతనికి జీవితాంతం కనబడకుండా ఉండటం ఒక్కటే మార్గం. తనను ఊహలలోనే సుందరంగా నిలుపుకొని జీవితం దొర్లించాలి అతడు!'

రేవతి మనసులో ఆలోచనలు తుఫాన్లా ముసురు తున్నాయి. తన ఊహలకు కొద్దిక్షణాలలోనే నిశ్చయరూపాన్నిచ్చింది.

'రేపు సాయంత్రంలోగా తనీఊరు వదిలి వెళ్ళిపోవాలి!' అని మనసులోనే అనుకొంది.

రుమాలుతో ముఖం అద్దుకొని సుదర్శనం రూము లోనికి వెళ్ళింది. గదిలో నీలిరంగుబల్బు ప్రశాంతంగా వెలుగుతోంది. హాయిగా నిద్రిస్తున్నాడు సుదర్శనం! ఉచ్ఛ్వాస, నిశ్వాసాలకు అతని వక్షస్థలం వింతగా కదులుతూంది. గాలికి తలవెంట్రుకలు రేగి, పిచ్చిగా ఫాలభాగంపై నాట్యం చేస్తున్నాయి. చప్పుడు చేయకుండా అతనివద్దకు వెళ్ళి కాళ్ళనుండి గుండెల వరకూ శాలువా కప్పింది. నుదుటిపై వెంట్రుకలు సవరించి ముందుకు వాలి అతని ఫాలభాగంమీద మెల్లిగా ముద్దు పెట్టుకొంది. తొట్రుపడే అడుగులతో బయటకు వచ్చి తలుపు మూసింది.

ఉదయాన్నే లేచి సెలవుచీటి వ్రాసి డాక్టరు బల్లమీద ఉంచి ఇంటికి తిరిగి వచ్చేసింది. రేవతి! పదిహేను రోజులకు సరిపడిన చీరలు, జాకెట్లు, టాయిలెట్‌సామాన్లు సూట్‌కేసులో సర్దింది. సాయంత్రం ట్రయినులో బయలుదేరి హైదరాబాద్ వెళ్ళి, అక్కయ్యవద్ద పదిహేను రోజులు గడిపి తిరిగి రావటానికి నిశ్చయించుకొంది. 'ఈలోగా సుదర్శనం డిశ్చార్జి అయిపోతాడు. తరవాత పరిస్థితి ఆలోచించ వచ్చు!' అనుకొని మనసు దిటవు చేసుకొంది. తన నిశ్చయానికి కార్యరూపం ఇచ్చేయత్నాలు సాగిస్తూంది. ఇంతలో బయట కారుహారన్ మ్రోగింది. గబగబా నడిచి హాలుతలుపులు తెరిచింది. ఎదురుగా గుమ్మం వద్ద డాక్టర్ రమేష్! పాలిపోయిన అతని ముఖాన్ని చూస్తూ క్షణంసేపు మౌనంగా ఉండిపోయి తరవాత అంది. "గుడ్‌మార్నింగ్ డాక్టర్!"

"గుడ్‌మార్నింగ్! ఆపరేషన్ పూర్తి అయింది రేవతి! ఇంటికి వెళుతూ దారిలో నీకు చెప్పి పోదామని కారు ఆపాను. వెరీశాడ్ న్యూస్ ఫర్ యూ! బ్రెయిన్ నెర్వెస్ ఎఫెక్టవటంవలన మతిభ్రమించింది అతనికి! కొద్దిసేపు నీకోసం పిచ్చికేకలు పెట్టి ప్రాణం విడిచాడు." మాటలు ఆపి దీర్ఘంగా నిట్టూర్చాడు రమేష్.

"డాక్టర్!" పిచ్చిగా అరిచి, పొంగుకువస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేక, ముఖాన్ని రెండు చేతులలోను దాచుకొంది రేవతి. ★

# ఢిల్లీ లేఖ

(5 వ పేజీ తరువాయి)

ప్రాధాన్యం ఉన్నా, చర్యలకు కారకులైనవారిని గూర్తి చారి వర్గం గుర్తించలేకపోయింది.

పెరిగే మతవిద్వేష చర్యలను అణచడానికి ఏ ఏ చర్యలు తీసుకోవాలో దేశీయాంగశాఖ తయారుచేస్తున్న ముసాయిదాలో సూచించడం జరుగుతుంది. ఈ దుశ్చర్య లను అణచడానికి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు అలా ఉండగా, రాజకీయస్థాయిలో మతసంస్థలు వీనిలో పాల్గొనకుండా నిషేధించవలసిఉన్నది. అయితే మతసంబంధ చర్యలు అంటే ఏమిటి, వాటిలో ఏ ఏ సంస్థలు తలదూర్చాయి అని నిర్ణయించడంలోనే యిబ్బంది ఉన్నది. ముఖ్యమంత్రులతో చర్చించి ఈ ప్రాథమిక సూత్రాలను నిర్ణయించవలసిఉన్నది. పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడి ఉన్నందున, ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీల సహకారం లేనిదే లక్ష్యం నెరవేరదు కనక ముఖ్యమంత్రు లందరితో ముందుగా ముచ్చటించడం అవసరం.

దేశీయాంగ శాఖ తన ప్రాథమిక నివేదికతో కాంగ్రెసు కార్యవర్గం చేసే సూచనలు జతపరచవచ్చు. ఇటీవల జరిగిన మతకల్లోలాల అనంతరం అల్ప సంఖ్యాకుల భయాందోళనలు తొలగించేందుకై కాంగ్రెసు కార్యవర్గం కొన్ని సూచనలు చేసింది. కేంద్రం లోను, రాష్ట్రాలలోను అల్పసంఖ్యాకులకు ఆర్థికావ కాశాలు కల్పించేందుకై ప్రత్యేక శాఖలు ఏర్పాటుచేయడం అన్నది ఒక ప్రధాన సూచన. ఈ శాఖ ప్రభుత్వ శాఖ లన్నింటికీ అందుబాటులో ఉండి, అల్పసంఖ్యాకుల సమస్యా పరిష్కారానికి దోహదం చేస్తుంది. అల్ప సంఖ్యాకవర్గాలకై ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఏర్పడా లనికూడా చర్చలో వినిపించిందిగానీ, దాని కెవరూ ప్రాముఖ్యం ఇవ్వలేదు. ఈ కొత్తశాఖ కేంద్రంలో ప్రధానిక్రింద, రాష్ట్రాలలో ముఖ్యమంత్రులక్రింద ఉండాలని సూచించడం జరిగింది.

కాంగ్రెసు కార్యవర్గం మైనారిటీ వర్గాల సమస్య లను, వాటి పరిష్కారాలను క్షుణ్ణంగా పరిశీలించింది. అయితే వాటికి ఏ ఒక్క పరిష్కారం ఇదమిత్థంగా ఉపయోగించదని, అనేకవిధాల దానిని ఎదుర్కోవలసి ఉంటుందని కాంగ్రెసు కార్యవర్గం భావించింది. అది ఎలా చేయాలనే విషయాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, దేశీయాంగ మంత్రి శ్రీ చవన్‌ల నిర్ణయాలకు వదలడ మైంది. వీరు ముగ్గురు మే ఆరంభంలో సమావేశమై మతకల్లోలాలు అణచడానికి తగు మార్గాలను అన్వేషిస్తారు; వాటి మూలకారణాలను వెదికి పట్టుకుంటారు.

ఈ చర్చలలో మతకల్లోలాలకు కారణమైన పార్టీలు ఇవి అని గుర్తించడం జరగలేదు. కాని, చర్చలలో ఆర్. ఎస్. ఎస్. కమ్యూనిస్టుల ప్రసక్తి వచ్చింది. ఒక విధంగా చూస్తే, అల్పసంఖ్యాకుల కల్లోలాలను కమ్యూనిస్టులు రాజకీయ ప్రయోజనాలకు ఉపయో గించుకుంటున్నట్లు ఒక అభిప్రాయం బయటపడింది.

27-4-68 —డి. సుబ్రహ్మణ్యం